క్లుప్తంగా

హామీలు అమలు చేయాలి

నాగారం : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయకుండా కాలం గడుపుతున్నారని తెలిపారు. ఆయనతో పాటు సీపీఎం నాయకులు తదితరులు ఉన్నారు.

పాల సంఘం చైర్మన్ ఎన్నిక

ఆత్మకూర్ (ఎస్) : తుమ్మలపెన్‌పహాడ్‌లో నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార యూనియన్ గ్రామ సంఘం ఎన్నికలు సోమవారం ముగిశాయి. తుమ్మలపెన్పహాడ్ పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌గా పిడమర్తి గంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా డైరెక్టర్లుగా పిడమర్తి బజారు, కటారి సూరయ్య, సర్వాది శ్రీను, కళంచర్ల వెంకన్న, పోతురాజు ప్రతాప్, ఎరగాని దేవేందర్, సోమిరెడ్డి మాధవరెడ్డిలతోపాటు మరో ఇద్దరు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి వెంకటరెడ్డి, బోల్క కృష్ణ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి అభినందనీయం



ఎర్రపహాడ్ ప్రాథమిక పాఠశాలలో నోట్‌బుక్స్, భేరీలు అందజేస్తున్న దాతలు

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని కాంప్లెక్స్ హెచ్ఎం డి.శివయ్య అన్నారు. సోమవారం ఎర్రపహాడ్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు సవేందర్‌రెడ్డి రూ.13వేలతో నోట్‌బుక్స్, గ్రామానికి చెందిన కేతం వెంకటేష్ ప్రార్థనా సమయంలో ఉపయోగించేందుకు రూ.7వేల విలువ చేసే భేరీలు పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ


పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నూతనకల్ : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సహకారంతో సమకూర్చిన దుస్తులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు గొడుగుల పంపిణీ


అర్వపల్లిలో చిరువ్యాపారులకు గొడుగులు పంపిణీ చేస్తున్న చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి

అర్వపల్లి : ఎమ్మెల్యే సామేల్ జన్మదినం సందర్భంగా జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి సోమవారం అర్వపల్లిలో చిరువ్యాపారులకు ఉచితంగా గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, మందడి పూర్ణచంద్రారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బి.సైదులు, బైరబోయిన మహరాజు, కుదురుపాక ఉదయ్, నాయకులు పాల్గొన్నారు.

'బహుజనగణమన' పుస్తకం ఆవిష్కరణ


పుస్తకావిష్కరణలో పాల్గొన్న గ్రామస్తులు

నడిగూడెం : తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ రచించిన బహుజనగణమన పుస్తకాన్ని సోమవారం నడిగూడెం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, రిటైర్డు హెచ్ఎం ఎండి.ఖలీల్ అహ్మద్, బెల్లంకొండ సత్యనారాయణ, శోభన్‌బాబు, శ్రీదేవి, సురేందర్‌రెడ్డి, జూలూరి వెంకటాచారి, బీరవల్లి సీతారామ్‌రెడ్డి, నోముల బుచ్చయ్య, వట్టికూటి చలపతి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్


తిరుమలగిరి సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, వేదికపై మంత్రులు ఉత్తమ్, వెంకట్‌రెడ్డి, ఎంపీ కిరణ్, ఎమ్మెల్సీ అద్దంకి, ఎమ్మెల్యే సామేల్, డీసీసీ అధ్యక్షుడు వెంకన్న, తదితరులు


టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్‌ను శాలువాతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే సామేల్


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

తిరుమలగిరి : కొత్త రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా తిరుమలగిరిలో నిర్వహించిన సభ సక్సెస్ అయ్యింది. సభకు తుంగతుర్తి నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చారు. సభలో పాల్గొన్న సీఎం రేంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ ..తమ ప్రసంగాల్లో నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తామని చెప్పడం, త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల గెలుపును తాము వెన్నుదన్నుగా నిలుస్తామని ప్రకటించడంతో పార్టీశ్రేణుల్లో జోష్ నింపింది.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

తిరుమలగిరిలో రూ.5.30కోట్ల విద్యాశాఖ నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి, నాగారంలో రూ.11.25 కోట్లతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి, అడ్డగూడూరులో రూ.11.25 కోట్లతో నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి, చౌళ్లరామారంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ 11.70కోట్లతో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించనున్న గోదాంకు తిరుమలగిరి సభలో సీఎం శంకుస్థాపనలు చేశారు.

సీఎం చేతుల మీదుగా రేషన్‌కార్డులు అందుకున్న లబ్ధిదారులు వీరే....

తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పది మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. కార్డులు అందుకున్నవారిలో నాగారం మండలం శాంతినగర్‌కు చెందిన జేరిపోతుల రేణుక, నాగారం మండల కేంద్రానికి చెందిన దేవరకొండ రేణుక, తిరుమలగిరికి చెందిన ఎం.డి.రజియాబీ, తిరుమలగిరి మండలం తాటిపాములకు చెందిన బోనసి ఉపేంద్ర, జాటోతు బిచాలి, సిద్దిసముద్రానికి చెందిన దరావత్ కవిత, నూతనకల్ మండలం నయా తండాకు చెందిన నాజియా సుల్తానా, శాలిగౌరారం మండలం చిత్తలూరుకు చెందిన బెల్లం సునీత, అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామానికి చెందిన మందుల సువర్ణ, మోత్కూరు మండలం ముశిపట్లకు చెందిన తొంట కీర్తన ఉన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన సైడ్‌లైట్స్

సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్ర 4.20 గంటలకు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రం పరిధిలోని సభాప్రాంగణానికి చేరుకున్నారు.

- 4.26కు స్టేజీ సమీపంలో పలు శంకుస్థాపనలు చేశారు.
- 4.30కి సభ ప్రారంభమై 5.55 లకు ముగిసింది.
- సీఎం ప్రసంగం 5.21 గంటలకు ప్రారంభమై 5.52 గంటలకు ముగిసింది.
- సీఎం ప్రసంగిస్తున్నంత సేపు సభా ప్రాంగణం కేరింతలతో మారుమోగింది.
- తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలు తీసుకొస్తానని, అభివృద్ధి పథకాల్లో ప్రాధాన్యమిస్తామని సీఎం చెప్పినప్పుడు కార్యకర్తలు ఈలలు వేసి చప్పట్లు కొట్టారు.



సభా వేదికపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

బాలెంలలో చెత్త నిర్వహణ పరిశీలన


బాలెంలలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌లో చెత్త నిర్వహణను పరిశీలిస్తున్న అధికారులు

సూర్యాపేట: బాలెంల గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌లో మున్సిపల్ కమిషనర్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ సిబ్బంది చెత్త నిర్వహణను తనిఖీ చేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది తడి చెత్త, పొడి చెత్త వర్గీకరణ, నిల్వ, ఉత్పత్తి విధానాలను సమగ్రంగా పరిశీలించారు. వాతావరణం, ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా మున్సిపాలిటీ చెత్త నిర్వహణ విధానాల్లో పారదర్శకత పెంచడంలో భాగంగా ఈ ఆడిట్ నిర్వహించినట్లు వారు తెలిపారు. తడి చెత్తను కంపోస్టింగ్‌కు, పొడి చెత్తను పునఃచర్యల కోసం వేరుచేసే పద్ధతులపై కార్యాచరణ రూపొందించారు. ప్రతి వార్డు స్థాయిలో చెత్త సేకరణ, తరలింపు, నిల్వపై సమీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ, మిషన్ క్లీన్ సిటీస్ లక్ష్య సాధనకు ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

అక్రమ అరెస్టులతో ప్రశ్నించేవారిని ఆపలేరు


సూర్యాపేట టౌన్ : పోలీస్‌స్టేషన్ ఎదుట మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేటటౌన్ : అక్రమ అరెస్టులతో ప్రశ్నించేవారిని ఆపలేరని జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో సీఎం రేవంత్ రెడ్డి సభ సందర్భంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో మాస్‌లైన్ కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ తాహెర్ పాషా, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ముదిరెడ్డి అనిల్ రెడ్డి, నాయకులు వల్దాస్ జానీ, ఆకుల లవకుశ, బైరు వెంకన్న, కడారి సతీష్ యాదవ్, శ్రావణ్, వల్దాస్ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

సూర్యాపేట అర్బన్ : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. సోమవారం తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్భంగా పోలీసులు విద్యార్థి సంఘం నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు.

చివ్వెంల : తిరుమలగిరిలో సీఎం సభ సందర్భంగా తెలంగాణ యువజన సంఘం నాయకులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎనిగ సంతోష్ రెడ్డి, ధరావతు శివ, తుమ్మల క్రాంతి కుమార్, సూర్యా నాయక్, చెరుకు నగేష్, షారుఖ్ ఉన్నారు.

నాగారం : తిరుమలగిరిలో సీఎం రేవంత్‌రెడ్డి సభ సందర్భంగా శాంతి, భద్రతలకు విఘాతం కలుగకుండా బీఆర్ఎస్ నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఈదుల కిరణ్‌కుమార్, అనంతుల సత్తయ్య, మంచినీళ్ల మహేందర్, తీగుళ్ల నాగార్జున, మొలగాని అనిల్, మనికుమార్, పవన్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : తిరుమలగిరిలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్భంగా మండలంలోని వివిధ ప్రజాసంఘాల నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో కాలం వెళ్లదీస్తుందని అన్నారు.

అర్వపల్లి : అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ అన్నారు. తిరుమలగిరిలో సీఎం రేవంత్‌రెడ్డి సభ దృష్ట్యా సోమవారం మండంలోని వివిధ పార్టీల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టయిన వారిలో వీహెచ్‌పీ రాష్ట్ర నాయకుడు కోనేటి వెంకన్న, వివిధ పార్టీల నాయకులు లొడంగి లింగరాజు, మెండె సురేష్, దానం యాదగిరి, కుంభం నాగరాజు ఉన్నారు.


చివ్వెంల: పోలీసుల అదుపులో ఉన్న నాయకులు


నాగారం పోలీస్‌స్టేషన్‌లో..

మద్దిరాలను విస్మరించిన సీఎం

మద్దిరాల : తుంగతుర్తి నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన మద్దిరాల మండలానికి ఎలాంటి నిధులు కేటాయించకుండా సీఎం రేవంత్‌రెడ్డి విస్మరించారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ రజాక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అడ్డగూడూరు, నాగారం మండలాలకు తహసీల్దార్, మండల పరిషత్, పోలీస్‌స్టేషన్‌లకు పక్కా భవనాల నిర్మాణాలకు నిధులు ప్రకటించి, మద్దిరాలను విస్మరించడం సరికాదన్నారు. మద్దిరాల మండలంలో కూడా తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్‌స్టేషన్‌ల పక్కా భవనాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు మాజీ వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాం రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, కోడి శ్రీనువాస్, మధుసూదన్ ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అర్వపల్లి : అడివెంల ట్రాక్టర్ యజమానుల సంఘం కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆవుల విక్రం, ఉపాధ్యక్షుడిగా మేడబోయిన సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కె. వెంకన్న, బి.నాగరాజు, ఎం.యాదగిరి, ఎం. సైదులు, బి.వెంకన్న, బి.సైదులు, వి.రవి, బి.శ్రీను, ఎం. విప్లవం, ఎ.మహేష్, సంతు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం


నూతనకల్ : అనాథ పిల్లలకు ఆర్థికసాయం అందజేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన పెండెల వీరయ్య ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. దీంతో సోమవారం మృతుడి కుటుంబాన్ని డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి పరామర్శించారు. మృతుడి కుటుంబీకులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, నాయకులు బాసపోలు శ్రీను, శిగ నసీర్‌గౌడ్, కుంటిగొర్ల శ్రీనివాస్, గుట్టయ్య, కృష్ణ, వాసు, కిరణ్, మధు, మహేష్, రమేష్, సోమయ్య ఉన్నారు.

అనాథ పిల్లలకు చేయూత

నూతనకల్ : చిల్పకుంట్ల గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన ముగ్గురు పిల్లలకు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సహకారం అందజేశారు. గ్రామానికి చెందిన పంతం పర్శయ్య-సుభద్రలు గత కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ముగ్గురు పిల్లలు అనాథలుగా మారడంతో పార్టీ తరఫున రూ.13,500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు పెద్దింటి రంగారెడ్డి, మందడి భూపాల్‌రెడ్డి, దగ్గుల మల్లయ్య, దేసోజు మధు, మున్నా మల్లయ్య, ముప్పాని సుదర్శన్‌రెడ్డి, కూసు లింగయ్య, రమేష్, పంతం శ్రీను, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై రాజీ పడకూడదు


37వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

సూర్యాపేట : వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పరిశుభ్రతపై రాజీపడకూడదని మున్సిపల్ డీఈ సత్యరావు సూచించారు. మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక 37వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇళ్ల పరిసరాల్లో నిలిచిన నీటిని తొలగించడం, దోమల వృద్ధిని అడ్డుకోవడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. తడి, పొడి, హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాహిత్యంలో దిట్ట.. పెద్దిరెడ్డి గణేష్


పెద్దిరెడ్డి గణేష్ దంపతులను సన్మానిస్తున్న ప్రముఖులు

సూర్యాపేట : సుధా బ్యాంక్ ఎండీ, ప్రముఖ రచయిత, కవి పెద్దిరెడ్డి గణేష్ సాహిత్యంలో దిట్ట అని, కళా సాహిత్యం పట్ల ఆయనకున్న అంకితభావం ప్రశంసనీయమని ప్రముఖ సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహీత అనంత శ్రీరామ్ కొనియాడారు. ఆదివారం పట్టణంలోని త్రివేణి గార్డెన్స్‌లో జరిగిన పెద్దిరెడ్డి గణేష్ అభినందన సభకు ఆయన హాజరై మాట్లాడారు. రెండు దశాబ్దాలకు పైగా సూర్యాపేట ఖ్యాతిని, సంస్కృతిని, చరిత్రను ప్రపంచానికి తెలియజేయడంలో పెద్దిరెడ్డి గణేష్ చేసిన కృషి అభినందనీయమని ప్రశంసించారు. సాహిత్యంతో సుదీర్ఘ ప్రయాణం చేయడం ఎంతో హర్షణీయమన్నారు. కవులను, కళాకారులను ప్రోత్సహిస్తూ అనేకమంది సినీ గేయ రచయితల కార్యక్రమాలను నిర్వహించిన పెద్దిరెడ్డి గణేష్‌కు పద్మశ్రీ అవార్డు రావాలని ఆయన ఆకాంక్షించారు. అభిమానులు, కవులు, కళాకారులు, స్నేహితులతో కలిసి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సాహిత్య ప్రేమికులను పెంచడమేనని అన్నారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి గణేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి రాజా, మీలా మహదేవ్, కక్కిరేణి చంద్రశేఖర్, తోట శ్యామ్, డాక్టర్ విజయకృష్ణ, గండూరి శంకర్, శశిధర్, ఇరిగి కోటేశ్వరి, గాలి శ్రీనివాసు, తికుళ్ల సాయిరెడ్డి, అప్పం శ్రీనివాసరావు, బొలిశెట్టి మధు, శ్రవణ్ కుమార్, మేడిగ ఈశ్వర్ కుమార్, పెద్దిరెడ్డి మహేష్, పెద్దిరెడ్డి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ముందంజ


అర్వపల్లిలో ఉపాధ్యాయులకు సభ్యత్వాలు ఇస్తున్న జిల్లా అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, నాయకులు

అర్వపల్లి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ అన్ని సంఘాల కన్నా ముందంజలో ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ అన్నారు. అర్వపల్లి, జాజిరెడ్డిగూడెంతో పాటు వివిధ పాఠశాలల్లో సోమవారం పీఆర్‌టీయూ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. జీహెచ్ఎం, పీఈటీ, పండిట్ అప్‌గ్రేడ్‌ల తోపాటు వయోపరిమితి 61 ఏళ్లకు పెంపు కేవలం పీఆర్‌టీయూ ద్వారానే సాధ్యమైందని తెలిపారు. ఈ నెలలో పెండింగ్ బకాయిలు అన్ని వెంటనే చెల్లించాలని, లేనిచో ఆందోళనకు దిగుతామని ఇప్పటికే ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉల్లెందుల సైదులు, జలగం పురుషోత్తంల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ గౌరవాధ్యక్షుడు కందుకూరి శివశంకర్, ఎంఈఓ బి.బాలునాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సీహెచ్.ధర్మయ్య, డి.యల్లయ్య, జి.శంకర్, కె.రమేష్, ఆర్.సైదులు, జిల్లా బాధ్యులు ధనమూర్తి, నాగరాజు, మండల బాధ్యులు శేఖర్, సురేష్, విద్యాసాగర్, చినవెంకట్‌రెడ్డి, మల్లికార్జున్, కోదండరాంరెడ్డి, మల్లిక, రమేష్, యాదగిరి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు


అర్వపల్లి నుంచి సభకు తరలివెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

అర్వపల్లి : తిరుమలగిరిలో సోమవారం జరిగిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు భారీగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేల్పుల రమేష్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, దాసరి సోమయ్య, ఏఎంసీ డైరెక్టర్లు బి.సైదులు, టి.జలందర్, దల్వాయి శ్రీధర్, బైరబోయిన మహరాజు, నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, మందడి పూర్ణచంద్రారెడ్డి, ఉదయ్, సత్యం తదితరులు ఉన్నారు.

రోడ్డుపైనే సంత.. ట్రాఫిక్‌కు అంతరాయం

అర్వపల్లి : అర్వపల్లి మండల కేంద్రంలో ప్రతి మంగళవారం జరిగే వారాంతపు సంత (అంగడి) స్థానిక ప్రజలకు తీవ్ర ట్రాఫిక్ సమస్యలను సృష్టిస్తోంది. కాసర్లపహాడ్ వెళ్లే దారిలో, ముఖ్యంగా దేవాలయ సమీపంలో ఈ సంత జరుగుతుంది. ఈ మార్గంలోనే మద్యం దుకాణాలు కూడా ఉండటం, ఇది కాసర్లపహాడ్-కొమ్మాల రహదారి కావడంతో మూడు మండలాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ కారణంగా, మంగళవారం సంత రోజున ఇక్కడ ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంతకు కావాల్సినంత స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ, చిరు వ్యాపారులు తమ దుకాణాలను సంత ఆవరణలో కాకుండా నేరుగా రహదారిపైనే ఏర్పాటు చేస్తున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఇప్పటికే రద్దీగా ఉండే ఈ మార్గంలో, దుకాణాలు రోడ్డుపై ఉండటం వల్ల ట్రాఫిక్ నెమ్మదిగా కదలడం, కొన్నిసార్లు పూర్తిగా నిలిచిపోవడం జరుగుతోంది. ముఖ్యంగా మద్యం దుకాణాలు ఈ మార్గంలో ఉండటం పరిస్థితిని మరింత దారుణంగా మారుస్తోంది. మద్యం సేవించిన వ్యక్తులు ట్రాఫిక్‌లో వాహనాలు అదుపుతప్పి పడిపోవడంతో చిన్నపాటి ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. ఇది కేవలం ట్రాఫిక్ సమస్యగా కాకుండా, ప్రజల భద్రతకు కూడా ముప్పుగా పరిణమిస్తోంది. ఈ పరిణామాలపై స్థానికులు, ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై దుకాణాలు ఏర్పాటు చేసి క్రయవిక్రయాలు జరపకుండా సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.


సంత వద్ద రోడ్డుపైనే దుకాణాలు ఏర్పాటు చేయడంతో నిలిచిపోయిన ట్రాఫిక్

విద్యార్థులకు అవగాహన

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ విజయ నాయక్ అధ్యక్షతన మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో శిక్షణ పొందిన సివిక్స్ అధ్యాపకుడు డాక్టర్.కొల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాలతో కలిగే దుష్ప్రభావాలు, పర్యవసానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్. జానీపాషా, కర్నాటి శ్రీధర్ పాల్గొన్నారు.